కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

భూపాలపల్లి జిల్లా సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

భూపాలపల్లి రూరల్, మార్చి 27 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆయన అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర నాయకుడు జే వెంకటేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ జిల్లాలోని 12మండలాల ప్రజలు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలు, గుడిసెలు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. సింగరేణి, జెన్ కో భూ నిర్వాసితులు సష్టపరిహారం అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరి ధాన్యం, తునికాకు కూలీలకు బోనస్ అందలేదన్నారు. జిల్లాలో బీఈడీ, ఇంజినీరింగ్, లా కాలేజీలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు నెలకొల్పి జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పించాలన్నారు. భూపాలపల్లి జిల్లాకు రైల్వే మార్గం ఏర్పాటు చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చెన్నూరి రమేశ్, గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, గడప శేఖర్, ఆకుదారి రమేశ్, కుందాం, వీ విజయలక్ష్మి, బీ క్రాంతి, సీహెచ్ రవికుమార్, ఎం రాజేందర్, కే రాజేందర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

కేటీపీపీ సీఈని మర్యాదపూర్వకంగా కలిసిన రీజినల్ కమిటీ

కేటీపీపీ నూతన రీజినల్ కమిటీ ఎన్నిక

గణపురం, మార్చి 27 : కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో గురువారం జెన్‌కో రాష్ట్ర అధ్యక్షుడు పిన్నింటి మాధవరావు ఆధ్వర్యంలో కేటీపీపీ నూతన రీజినల్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సముద్రాల రాజు, రీజనల్ సెక్రటరీగా అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జక్కుల రమేశ్, కోశాధికారిగా వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేశ్‌లు నూతన కమిటీని కేటీపీపీ చీఫ్ ఇంజినీర్ శ్రీప్రకాశ్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ కేటీపీపీలో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజినీర్ దృష్టికి తీసుకువచ్చారు. చీఫ్ ఇంజినీర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కట్ల సదయ్య, జిల్లా సెక్రటరీ మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి ఉమాదేవి, రీజనల్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల రాజు, రీజనల్ సెక్రటరీ అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేశ్, కోశాధికారిగా వేణుగోపాల్‌రావు, కమిటీ సభ్యులు, ఆర్టీజన్, కార్మికులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

మొగుళ్లపల్లి : పోలీసుల అదుపులో ఉన్న మాజీ సర్పంచులు

మొగుళ్లపల్లి/కాటారం, మార్చి 27 : మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ చలో అసెంబ్లీకి మాజీ సర్పంచుల సంఘం పిలుపునిచ్చింది. కాగా మాజీ సర్పంచులను చలో అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. దోమ రాహుల్, నిట్టూరి శేఖర్, అంతర్గం రాజమౌళి మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచుల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షుడు దానివేణి రాములు, నైనకంటి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, మార్చి 27 : సరస్వతీ పుష్కరాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడీవోసీ కార్యాలయం నుంచి కలెక్టర్ రాహుల్‌శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయానికి పుష్కరాల పనులు పూర్తి చేయడానికి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రతివారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తామన్నారు. ఇరిగేషన్ అధికారులు వీఐపీ పుష్కర ఘాట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరఘాట్‌లో స్నాన ఘట్టాలు, బట్టలు మార్చునే గదులు, చలువ పందిళ్ల ఏర్పాటు, గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం, పైపు లైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. టూరిజం శాఖ అధికారులు టెంట్ సిటీ ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని, విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా విద్యుత్‌శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

పంచాయితీ శాఖ ద్వారా పారిశుధ్య పనులు చేపట్టాలని, అదనపు సిబ్బందిని నియమించుకోవాలని, తాత్కాలిక ఆర్‌టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఏప్రిల్ 30వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో పనులు పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, సీపీవో బాబురావు, డిపో మేనేజర్ ఇందు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, మార్చి 27 : రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ హైదరాబాద్ నుంచి సెర్ప్ కార్యక్రమాలపై సెర్ప్ సీఈవో డీ దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఇతర అధికారులు, భూపాలపల్లి నుంచి కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాలశాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందజేస్తామని తెలిపారు. వీసీలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌సీ మల్లేశం, సివిల్ సప్లయ్ డీఎంలు రాంపతి, రాములు, అడిషనల్ డీఆర్‌డీవో బాలస్వామి, డీఈవోలు పాణిని, రాజేందర్, డీడీ పోచం, డీడబ్ల్యూవో శిరీషా, ఆర్‌ఎంవోలు డాక్టర్ నరేశ్, సురేశ్‌కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో నరేశ్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

వృక్షశాస్త్రంలో రమేశ్‌కు డాక్టరేట్

ములుగురూరల్, మార్చి 27 : ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన జుమ్మిలాల్, బుల్లిబాయి దంపతుల కుమారుడు పోరిక రమేశ్‌కు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. నల్లమల అడవిలో కనిపించే ఆరుదైన ఔషధ మొక్క ఆర్గిరియా క్యూనియాటాకు సంబంధించి మధుమేహ నిరోధక లక్షణాలపై ఆయన పరిశోధన చేశారు. స్టడీస్ ఆన్ ఫైటోకెమికల్ ప్రొఫైలింగ్ అండ్ దేర్ బయాలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ ఆర్గిరియా క్యూనియాటా(విల్డ్) కేర్ గావ్ల్ అనే అంశంపై పరిశోధన చేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విభాగంలో మాలిక్యూలర్ జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ లాబోరేటరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో పరిశోధన జరగగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ ప్రదానం చేసింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన రమేశ్‌కు డాక్టరేట్ రావడంపై యూనివర్సిటీ ప్రొఫెసర్లతోపాటు ఉద్యోగులు, స్వగ్రామమైన దేవగిరిపట్నం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

పస్రా ఎస్సైకి రివార్డు అందించిన ఎస్పీ

ఎస్సై కమలాకర్‌కు రివార్డు అందిస్తున్న ఎస్పీ

గోవిందరావుపేట, మార్చి 27 : నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చే పోలీసులకు అందించే నగదు రివార్డులలో భాగంగా గురువారం పస్రా ఎస్సై కమలాకర్‌కు ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ నగదు రివార్డుతోపాటు ప్రశంసా పత్రం అందించారు. కేసుల విచారణ విభాగంలో ఉత్తమ సేవలో అందించే అధికారులను గుర్తించి నగదు రివార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇటీవల ఎస్సై కమలాకర్ గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరలించే వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేసినందుకుగాను నగదు రివార్డు అందించినట్లు ఎస్పీ తెలిపారు. రివార్డు అందుకున్న ఎస్సైని ఏటూరునాగారం ఏఎస్పీ శివంఉపాధ్యాయ, డీఎస్పీ రవీందర్, సీఐలు శంకర్, రవీందర్‌లు అభినందించారు.

నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

నేర సమీక్షలో ఎస్పీ పీ శబరీశ్

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ శబరీశ్

ములుగు, మార్చి27(నమస్తేతెలంగాణ) : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ వివిధ కేసుల్లోని నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ అన్నారు. గురువారం ఎస్పీ తన కార్యాలయంలో నెలవారి నేర సమీక్ష సమావేశంతో పాటు ఎండీపీఎస్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు. దొంగతనాలు, ఆర్థిక నేరాల్లో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరిగే నేరాల్లో విచారణను వేగవంతం చేయాలని అన్నారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, నార్కొటిక్ బ్యూరో డీఎస్పీ నర్సింగారావు, డీఎస్పీలు రవీందర్, కిశోర్‌కుమార్, సీఐలు రమేశ్, శ్రీనివాస్, శంకర్, కుమార్, రవీందర్, ఎస్సైలు వెంకటేశ్వరరావు, సతీశ్, కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తాజోద్దీన్, సూరి, రాజ్‌కుమార్, కృష్ణప్రసాద్, తిరుపతిరావు, వెంకటేశ్, జగదీశ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణిని వేటాడిన వ్యక్తి అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎఫ్‌ఆర్వో శంకర్

నిందితుడి అరెస్టు చూపుతున్న ఎఫ్‌ఆర్వో శంకర్

ములుగురూరల్, మార్చి 27 : వన్యప్రాణి ని వేటాడి చంపి మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని ఫారెస్టు అధికారులు గురువారం సాయం త్రం అరెస్టు చేశారు. ఈ మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయంలో ఎఫ్‌ఆర్వో శంకర్ నిందితుడిని అరెస్టు చూపించి వివరాలు వెల్లడించారు. ములుగు మండలంలోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన దనసరి సాంబయ్య వన్యప్రాణి మాంసాన్ని విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు సిబ్బంది తో వెళ్లి తనిఖీ చేయగా మాంసం లభ్యమైంద ని తెలిపారు. అతన్ని విచారించగా పస్రా రేంజ్ పరిధిలోని బుస్సాపురం అటవీ సమీపంలో ఉచ్చులు అమర్చగా కనుజు ఉచ్చులో చిక్కుకున్నట్లు తెలిపారు. దానిని చంపి మాంసాన్ని కన్నాయిగూడెంలోని తన ఇంటికి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. చర్మంతోపాటు మాంసాన్ని, నిందితుడిని ములుగు రేంజ్‌కు తరలించి వైల్డ్‌లైఫ్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నేడు సాంబయ్యను రిమాండ్‌కు తరలించనున్నామన్నారు. ఎఫ్‌ఆర్వో వెంట డీఆర్వో శోభన్, బీట్ ఆఫీసర్ చైతన్య, ఎఫ్‌బీవోలు శ్యాంసుందర్, రూప్‌కుమార్, శివ కృష్ణ, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

విధులకు ఇబ్బంది కలిగిస్తున్న విలేకరిపై ఫిర్యాదు

వెంకటాపూర్, మార్చి 27 : తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తమను ఓ పత్రిక విలేకరిగా చెప్పుకుంటున్న మునిగాల రాజుగౌడ్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ గురువారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆర్ఐ విజేందర్, డిప్యూటీ సర్వేయర్ సుచిత్ర, జూనియర్ అసిస్టెంట్ గుర్రం తిరుపతి రాజు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ విజేందర్ మాట్లాడుతూ గత నెల 22వ తేదీన తహసీల్దార్ కార్యాలయంలో పట్టా పాస్ పుస్తకం కోసం రాజు దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ ఎండార్స్‌మెంట్ చేసి విచారణ నివేదికను ఇవ్వాలని తమను ఆదేశించారని తెలిపారు. సర్వేయర్ సుచరిత, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి రాజులతో కలిసి తాను మునిగాల రాజు చూపించిన లింగాపూర్ పరిధిలోని 20ఎకరాల భూమి వద్దకు వెళ్లి పరిశీలించి ప్రభుత్వ భూమిగా గుర్తించామని అన్నారు. సదరు భూమి తాతలు, తండ్రుల నుంచి తనకు సంక్రమించిందని, ఎలాగైనా పట్టా పుస్తకాలు ఇవ్వాలని తహసీల్దార్‌ను రాజుగౌడ్ కోరినట్లు తెలిపారు. భూమికి సంబంధించిన కాగితాలు ఉంటే ఆర్ఐకి ఇవ్వాలని రాజుకు సూచించామన్నారు. మరుసటి రోజు తన వద్ద కు వచ్చిన రాజు ఏం కావాలంటే అది ఇస్తాన ని, తను చూపించిన భూమిని పట్టా భూమి అని రిపోర్టు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడినట్లు విజేందర్ తెలిపారు. నిత్యం ఆఫీసుకు వచ్చి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అ తని వల్ల ఉద్యోగం చేయాలంటే ఇబ్బందిగా ఉంద ని, విధులకు ఆటంకం కలిగిస్తున్నందున మునిగాల రాజుగౌడ్‌పై తోటి ఉద్యోగులతో కలి సి పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండించిన బడే నాగజ్యోతి

ములుగురూరల్, మార్చి 27 : మాజీ సర్పంచ్‌లు దేశ ద్రోహులు కారని, రాత్రి 3గంటలకు వెళ్లి అక్రమ అరెస్టు చేయడం సరికాదని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరితే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. సమస్యలు గాలికి వదిలి సీఎం, మంత్రులు ఊరేగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతుందన్నారు. పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. పల్లె ప్రగతి పేరిట గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతుందని అన్నారు. మంత్రులకు, కాంట్రాక్టర్లకు వేల కోట్లు చెల్లించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిన మాజీ సర్పంచ్‌ల బిల్లులను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. వెంటనే బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సరస్వతీ పుష్కరాల పనుల పరిశీలన

మహదేవపూర్(కాళేశ్వరం), మార్చి 27 : మండల పరిధిలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల పనులను గురువారం దేవాదాయశాఖ ఎస్ఈ దుర్గాప్రసాద్ పరిశీలించారు. ప్రసాదం కౌంటర్ భవనం, కల్యాణ మండపం షెడ్డు, పార్కింగ్ స్థలంలో సీసీ ఫ్లోరింగ్, వీఐపీ ఘాట్ వద్ద లైటింగ్, మండపాల నిర్మాణాలు, సరస్వతి విగ్రహ తయారీ పనులను స్థపతి శ్రీవల్లి నాయగంతో కలిసి పరిశీలించారు. పనులు త్వరగా పర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మహేశ్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ రమేశ్, అసిస్టెంట్ ఇంజినీర్ చందర్, అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పరిశీలించిన స్తపతి

రేగొండ, మార్చి 27 : మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ స్తపతి వళ్లీనాయక్ గురువారం సదర్శించారు. ఆలయ పుననిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.11కోట్లు కేటాయించారు. గర్భాలయ పుననిర్మాణ పనులు ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించనున్నందున స్తపతి శ్రీవల్లి నాయగం దేవాలయాన్ని సందర్శించారు. వాస్తుతోపాటు ఆలయ నిర్మాణంపై చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భాలయ పుననిర్మాణ పనులకు మార్కింగ్ చేశారు. ఆయన వెంట దేవాదాయశాఖ ఎస్ఈ దుర్గాప్రసాద్, డీఈ రమేశ్, ఈవో మహేశ్‌కుమార్, చైర్మన్ భిక్షపతి, న్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు ఉన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

కృష్ణ కాలనీ, మార్చి 27 : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని సీపీఐ పార్టీ 25వ వార్డు ఇన్‌చార్జి క్యాతరాజు సతీశ్‌కుమార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ఆ వార్డు ఇన్‌చార్జి క్యాతరాజు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో 25వ వార్డులోని ముస్లింలకు రంజాన్ తోఫా (పండుగ సామాను) అందజేశారు. అనంతరం సతీశ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ 25వ వార్డు సహాయ కార్యదర్శి యాకూబ్‌పాషా, వార్డు నాయకులు సాబీర్ భాషా, కసరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభయారణ్యంలో విద్యార్థుల వనదర్శిని

ఏటూరునాగారం, మార్చి 27 : మండలంలోని పెద్ద వెంకటాపూరం అటవీ ప్రాంతంలో విద్యార్థుల వనదర్శిని కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. వరంగల్‌లోని నవోదయ, కస్తూర్బా పాఠశాలలకు చెందిన విద్యార్థులు వనదర్శినిలో పాల్గొన్నట్లు సౌత్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. విద్యార్థులకు వన్య ప్రాణులు, రిజర్వు ఫారెస్టు, అభయారణ్యం, అడవిలో జంతువుల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన సోలార్ మోటార్ సెట్లపై వివరించారు. అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతోపాటు డీఆర్‌వో నరేందర్, ఫారెస్టు బీటు ఆఫీసర్లు ప్రశాంత్, అనూష, ఖాజామోయిద్దిన్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

ములుగురూరల్, మార్చి 27 : మండలంలోని బండారుపల్లి, రంగారావుపల్లి గ్రామాల్లో గురువారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ఏడీఈ వేణుగోపాల్, ఏఈ బానోత్ రవి, వెంకటరెడ్డి, సిబ్బంది రైతులకు ఓల్టేజీ సమస్యను వివరించారు. ఓవర్ లోడ్‌తో ఉన్న విద్యుత్ నియంత్రికల గుర్తించి వాటి స్థానంలో అధిక కెపాసిటీ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

కోరం లేక వాయిదా పడిన గ్రామ సభ

మంగపేట, మార్చి 27 : మండలంలోని చుంచుపల్లిలో చెంచులక్ష్మి గిరిజన ఇసుక సొసైటీని ఎన్నుకునేందుకు నిర్వహించిన పెసా గ్రామ సభ కోరం లేక వాయిదా పడింది. ఇక్కడ సొసైటీ పరిధిలో మొత్తం 450సభ్యులుండగా నిబంధనల ప్రకారం 202 మంది పెసా గ్రామ సభకు హాజరు కావాల్సి ఉంది. అయితే కేవలం 63మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక సభను రేపటి(శనివారం)కు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు.

డబ్బులు విడుదల చేయాలి..

గతంలో తమ గ్రామ గిరిజన సొసైటీకి రావాల్సిన రూ.కోటీ 60 లక్షలు విడుదల చేసి, సభ్యుల ఖాతాల్లో వేయాలని పలువురు సొసైటీ సభ్యులు గ్రామ సభలో డిమాండ్ చేశారు. నిరుపేదలమైన తమకు రావాల్సిన ఇసుక క్వారీ నిర్వహణ డబ్బులు విడుదల కాకపోవడమేంటని అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో ఎంపీడీవో, పెసా జిల్లా కోఆర్డినేటర్ వారికి సర్దిచెప్పారు. తమకు చెల్లింపులు జరిపాకనే పెసా గ్రామ సభకు హాజరై సొసైటీ ఎన్నికకు సహకరిస్తామని సభ్యులు తెలిపారు. గ్రామ సభలో తహసీల్దార్ రవీందర్, ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఎంపీవో మమత, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ములుగురూరల్, మార్చి 27 : ములుగు మండలం కాసింపేవిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరనేని స్వామిరావు ఇంటిపై మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. గురువారం పోలీసులు దాడి చేసిన వారి వివరాలను వెల్లడించారు. బుధవారం స్వామిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ఉప్పు అజయ్, పట్టెం రాజు, ఎన్నిండ్ల ప్రవీణ్, మస్క రాజు అనే నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోశాలు మరణం పార్టీకి తీరని లోటు

గోవిందరావుపేట, మార్చి 27 : సీపీఎం సీనియర్ నాయకుడు అంబాల పోశాలు ఇటీవల మరణించడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం పోశాలు సంతాప సభను మండలకేంద్రంలో నిర్వహించగా ఆయన హాజరై పోశాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోశాలు పార్టీకి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు చిట్టిబాబు, సాంబశివ, రాజేందర్, వెంకట్‌రెడ్డి, దావూద్, ఆగిరెడ్డి, రాజేశ్, మల్లారెడ్డి, నాగరాజు, ఉపేంద్రచారి, కృష్ణారావు, రామస్వామి, కోటేశ్వరరావు, లేనిన్, సదానందం, ఐలయ్య, సారయ్య, సూర్యనారాయణ, నగేశ్, మహేందర్, పురుషోత్తం, రాజు, బ్రహ్మచారి, శ్రీను, రాజేశ్వరీ, కవిత, అశోక్, సువర్ణ, సమ్మక్క, సిరాజ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిరుతపల్లిలో పశు వైద్య శిబిరం

వెంకటాపురం(నూగూరు), మార్చి 27 : మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీ చిరుతపల్లి గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. అలుబాక పశువైద్యాధికారి హరీశ్‌రెడ్డి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దూడలకు నట్టలు, చర్మ వ్యాధులు, శ్వాస సమస్యలు గుర్తించి మందులు అందించినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది అరుణ, రామారావు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, మార్చి 27 : ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సూచించారు. గురువారం వ్యవసాయశాఖ మార్కెట్ ఆధ్వర్యంలో, పశుసంవర్ధక శాఖ సమక్షంలో గుంటూరుపల్లిలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ ఎండీ రఫీ, ఏడీ డాక్టర్ వెంకన్న, మండల పశువైద్యాధికారి డాక్టర్ అజయ్, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్ర లక్ష్మణ్, సుజాత, కరుణాకర్, సోనీ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.6.67లక్షలు

మంగపేట, మార్చి 27 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.6,67,933 సమకూరినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను గురువారం దేవాదాయశాఖ పరకాల డివిజన్ ఇన్‌స్ప